# ఆశాపహతుడు

రచన : శ్రీముఖి

సేఠ్ నందకిశోర్ ఆ నగరంలో ఒక ప్రముఖ నగల వ్యాపారి. నగల వ్యాపారం అంటేనే, దొంగ వ్యాపారస్థులతో అంతో ఇంతో సంబంధం ఉంటుంది. ఈ వ్యాపారంలో లక్షలు గడించాడు సేఠ్ సాహెబ్. ఇదికాక వంశానుగతంగా వస్తున్న వడ్డీవ్యాపారం ఉండనే ఉంది. అవసరాన్ని బట్టి, మనిషిని బట్టి, ఆయన నెలకి ఐదు రూపాయల నుంచి ఇరవై రూపాయల వరకూ వడ్డీ తీసుకుంటాడు. ఈ విధంగా కూడబెట్టి, కోటికి పడగలెత్తాలని ఆయన ప్రగాఢ వాంఛ.

ఆరోజు దుకాణం మూయబోతుండగా, ఇద్దరు వ్యక్తులు టాక్సీలో వచ్చారు. అందులో ఒకని చేతిలో ఒక బ్రీఫ్‌కేస్ ఉంది. వాళ్ళు సేఠ్‌జీవద్ద ఒక చిన్న వెండి గిన్నె, ఎనభై రూపాయలది కొన్నారు. వందరూపాయల నోటు ఇచ్చాడు తను. సేఠ్‌జీ దానిని జాగ్రత్తగా, గల్లాపెట్టెలో వేసుకుని మిగిలిన చిల్లర ఇచ్చాడు.

ఆ సమయంలో సేఠ్‌జీ షాపులో ఎవరూ లేరు. వచ్చిన వాళ్ళలో ఒకడు, "సేఠ్‌జీ,, మీతో ఒక వ్యాపార విషయం మాటాడాలి" అన్నాడు.

"ఏమిటది?" అని అడిగాడు సేఠ్.

"మాది బొంబాయి. మేము నోట్ల వ్యాపారం చేస్తున్నాం. ఇప్పుడు మీకు ఇచ్చిన వందరూపాయల నోటు మేము ముద్రించినదే. మీరు జాగ్రత్తగా చూసినా అది దొంగ నోటని తెలుసుకోలేకపోయారు. ఈ బ్రీఫ్‌కేసులో ఉన్న ఏ నోటునైనా మీరు పరీక్షించుకోండి. మీకు కనక సమ్మతి అయితే ఒకటికి ఐదురెట్లు ఇస్తాం" అన్నారు.

సేఠ్‌జీ బ్రీఫ్‌కేసులోని మరి కొన్ని నోట్లని పరీక్షించాడు. అవి అచ్చుగా అసలు నోట్లవలెనే ఉన్నాయి. దొంగనోట్లు తీసుకోడానికి సేఠ్‌జీ ఒప్పుకున్నాడు. మిగి

# కన్యాన్వేషణ

## కె.వి.బి. ఆనంద్

అబ్బాయికి పిల్ల దొరక్క, పెళ్ళి జరగటం లేదని ఎవరయినా మీతో చెబితే నమ్ముతారా? నమ్మరు- కాని మా చక్రవర్తి పెళ్ళి మాత్రం పిల్ల దొరక్కనే వాయిదా పడుతుంది, ఆశ్చర్యపోతున్నారా నిజం సుమండీ.

మీరు చెబితే నవ్వుకుంటారేమో కాని చక్రవర్తి కన్యాన్వేషణ పర్వాన్ని పరిశీలిస్తే ఘజనిమహమ్మద్ దండయాత్రలే గుర్తొస్తాయి నాకు. పిల్ల కుదిరే నాటికి చక్రవర్తి సుమారు ఆరేడు ఎగ్జిబిషన్స్‌లో, అదేలెండి పెండ్లి చూపుల కార్యక్రమాలో పాల్గొన్నాడు. పెళ్ళి చూపు ను ఎక్సిబిషన్‌తో పోల్చినందుకు

---

లిన వివరాలు మాట్లాడుకుని ఆ ఇద్దరూ వెళ్ళిపోయారు.

అనుకున్న ప్రకారం మర్నాడు సాయంత్రం సేఠ్ నందకిశోర్ నగరం పొలిమేరలోని గుట్టమీదికి 50000 రూపాయలు తీసుకుని ఒంటరిగా వెళ్ళాడు.

ఆ ఇద్దరూ కూడా తాము తెచ్చిన పెట్టెను సేఠ్‌జీ ముందుంచి నోట్లకట్టలను జాగ్రత్తగా చూసుకోండి సేఠ్‌జీ మేము మోసం చేశామని మీరు అనుకోకూడదు. అంటూ పెట్టె తెరిచారు.

సేఠ్‌జీ ఆనందంతో పెట్టెలోని నోట్లకట్టలను పరీక్షించసాగాడు. ఆ సమయంలో ఆయనకి డబ్బు తప్ప ఇంకేమీ కనిపించడంలేదు.

ఇంతలో వెనకాలనుంచి సేఠ్‌జీ మెడమీద బలమైన దెబ్బపడింది. కళ్ళుఅదిరి పడిపోయాడు సేఠ్‌జీ. మరు క్షణంలో ఆయన పీకమీద గుడ్డవేసి, రెండు బలమైన చేతులు మెడని నులిమివేశాయి. నిమిషాలలో సేఠ్‌జీ ప్రాణం గాలిలో కలిసిపోయింది.

సేఠ్‌జీ తెచ్చిన పెట్టెనూ, తమ పెట్టెనూ తీసుకుని ఆ ఇద్దరూ వెళ్ళిపోయారు. క్రిందటిరోజు వాళ్ళు సేఠ్‌జీకి చూపించినవి అసలునోట్లే అవి దొంగనోటని భ్రమపడి ప్రాణం పోగొట్టుకున్నాడు సేఠ్‌జీ.